# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 142 గుంటూరు, ఆదివారం 01- 02 - 2026 పేజీలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు


కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


# అది మీ భూమి మీ ఆస్తి

## అతని ఫోటో ఎందుకు?



**చిత్తూరు, జనవరి 31 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదేళ్ల పాటు కొందరు రాష్ట్రాన్ని పట్టి పీడించారని ధ్వజమెత్తారు. 'అది మీ భూమి, మీ ఆస్తి.. దానిపై జగన్ ఫోటో ఎందుకు' అని మండిపడ్డారు. కుప్పం నియోజకవర్గంలో సీఎం చంద్రబాబు రెండో రోజు పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం శాంతిపురం మండలం తుమ్మిసి వద్ద జరిగిన ప్రజావేదికపై ప్రసంగించారు. ప్రజల ఆస్తుల మీద ఫోటోలు వేసుకున్నారని మండిపడ్డారు.

**రాళ్లపై బొమ్మలు వేసుకున్నారు..** దుర్మార్గం చేసింది చాలక తన పాలనే బెటర్ అంటూ ఇప్పుడు జగన్ మాట్లాడుతున్నారని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. గెలాక్సీ గ్రానైట్‌తో సర్వే రాళ్లు వేశారని, దానిపై బొమ్మలు వేసుకున్నారని విమర్శించారు. రాళ్లపై బొమ్మల కోసం రూ. 700 కోట్లు ఖర్చుపెట్టారని ఫైర్ అయ్యారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో నల్లచట్టం తెచ్చారని మండిపడ్డారు. భూ వివాదాలు వస్తే స్థానిక కోర్టులకు వెళ్లే అవకాశం లేకుండా చేశారని ఫైర్ అయ్యారు. ఇంత ఘోరమైన చట్టం చేసి తనదే చాలా గొప్ప చట్టం అంటూ బుకాయిస్తున్నారని దుయ్యబట్టారు. గత వైసీపీ ప్రభుత్వం చేపట్టిన నల్ల చట్టాన్ని.. తాము అధికారంలోకి రాగానే రద్దు చేశామని.. గత ప్రభుత్వంలో జరిగిన సర్వే తప్పిదాలను సరి చేస్తున్నామని తెలిపారు. ట్యాంపర్ చేయలేని విధంగా ఆధునిక టెక్నాలజీ వినియోగించి, పట్టాదారు పాసు పుస్తకాలు అందిస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. **పెన్షన్ల ద్వారా సంక్షేమం అందిస్తున్నాం..**

దేశంలోని ఏ రాష్ట్రమూ ఇవ్వనంత స్థాయిలో పెన్షన్ల ద్వారా సంక్షేమం అందిస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. 'ప్రతి నెలా రూ. 2,730 కోట్ల మేర పెన్షన్ల పంపిణీ జరుగుతోంది. పెన్షన్ల కోసం తమిళనాడులో రూ. 315 కోట్లు, కర్ణాటకలో రూ. 392 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఏపీలో పేదలకు ఏ స్థాయిలో పెన్షన్ అంద చేస్తున్నామో ప్రజలు ఆలోచించాలి. సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయి. ఎంత మంది పిల్లలున్నా తల్లికి వందనం ఇచ్చాం. దీపం-2.0 పథకం కింద గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం. అన్ని రంగాల్లోనూ మహిళల భాగస్వామ్యం పెరగాలి. ఆడబిడ్డలకు సరైన ప్రాధాన్యం ఇచ్చింది తెలుగుదేశం పార్టీనే. ఆస్తిలో మహిళలకు ఎన్టీఆర్ సమాన హక్కు కల్పించారు. నేను 33 శాతం రిజర్వేషన్‌ను ఉద్యోగాలు, విద్యా రంగంలో అమలు చేశా' అని సీఎం చంద్రబాబు నాయుడు వివరించారు. **మహిళలకు రిజర్వేషన్లు..**

33 శాతం చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు రాబోతున్నాయని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. 'భవిష్యత్తులో మహిళలు పెద్ద ఎత్తున ఎంపీలు, ఎమ్మెల్యేలుగా అవుతారు. కుప్పం జలకళను సంతరించుకుంది. హంద్రీ - నీవాతో కాలువ ద్వారా కుప్పంలో అన్ని చెరువులూ కృష్ణా జలాలతో నిండాయి. హంద్రీ - నీవాతో అనంతపురానికి నీళ్లిచ్చాం. 10 లక్షల చెక్ డ్యాంలు నిర్మించాం. హంద్రీ - నీవా, గాలేరు - నగరితో సహా రాయలసీమ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం. దేశంలో రాయలసీమ హార్టికల్చర్ హబ్‌గా మారింది. ప్రస్తుతం 20 లక్షల ఎకరాల్లో హార్టికల్చర్ సాగు ఉంది. దీన్ని రెట్టింపు చేసి 500 లక్షల మెట్రిక్ టన్నుల సాగు సాధిస్తాం. కూటమి ప్రభుత్వానికి వారసత్వ సమస్యలు ఉన్నాయి' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.




### ఆర్థిక శాఖ మినహా సునేత్రకు

## మూడు శాఖలు..


**ముంబై: జనవరి 31 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** మహారాష్ట్ర తొలి మహిళా ఉప ముఖ్యమంత్రిగా దివంగత అజిత్ పవార్ భార్య, ఎన్సీపీ రాజ్యసభ సభ్యురాలు సునేత్రా పవార్ శనివారంనాడు పగ్గాలు చేపట్టారు. గవర్నర్ ఆచార్య దేవవ్రత్ ప్రమాణ స్వీకారం చేయించారు. అజిత్ పవార్ మరణంతో ఎన్సీపీ శాసనసభా పక్ష నేతగా ఏకగ్రీవంగా సునేత్ర శనివారం ఉదయం ఎన్నికయ్యారు. ఆ వెంటనే సాయంత్రం 5 గంటలకు రాజ్‌భవన్‌లో ఉప ముఖ్యమంత్రిగా ఆమె ప్రమాణస్వీకారం చేశారు. 'మహాయుతి' సర్కార్‌లో అజిత్ పవార్ నిర్వహించిన మూడు శాఖలను ఆమెకు కేటాయించారు.ఎక్సైజ్ శాఖ, క్రీడలు-యువజన సంక్షేమం, మైనారిటీల అభివృద్ధి శాఖలను సునేత్రకు ఫడ్నవిస్ ప్రభుత్వం కేటాయించింది. అయితే అజిత్ పవార్ చేతిలోని మరో కీలకమైన ఆర్థిక శాఖను మాత్రం కేటాయించలేదు. మహారాష్ట్ర బడ్జెట్ సమావేశాలను దృష్టిలో ఉంచుకుని ఆర్థిక శాఖను ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ తన చేతిలోనే ఉంచుకున్నారు. దీంతో ఆయనే స్వయంగా ఈసారి బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెడతారు. ఆ తర్వాతే ఎన్సీపీకి ఆర్థిక శాఖను కేటాయించడం కానీ, దానికి బదులుగా మరో శాఖను కానీ కేటాయించే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు.

పవార్‌ను కలిసిన అజిత్ తనయుడు

మరోవైపు, సునేత్ర పవార్ డిప్యూటీ సీఎంగా ప్రమాణస్వీకారం చేసే విషయం తనకు తెలియదని, వార్తలు చూసిన తర్వాతే ఆ విషయం తనకు

2 లో

## అంబటీ.. నోరు అదుపులో పెట్టుకో



**శ్రీకాకుళం, జనవరి 31 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** వైసీపీ నేత అంబటి రాంబాబు తీరుపై వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. శనివారం సంతబొమ్మాళి మండలంలోని తాళ్ళవలస, చిల్లపేట, రెయ్యపేట గ్రామాల్లో మంత్రి అచ్చెన్నాయుడు పర్యటించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయిడిపై అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు అత్యంత నీచంగా ఉన్నాయని మండిపడ్డారు. చంద్రబాబు అంటేనే రాష్ట్ర ప్రజల గౌరవానికి, హుందాతనానికి ప్రతీక అని, ఆయనపై అవాకులు చవాకులు పేలితే సహించేది లేదని స్పష్టం చేశారు. నోరు అదుపులో పెట్టుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. అంబటి రాంబాబు ముందు తన చరిత్ర తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకువిఘాతం కలిగించేలా ఎవరు వ్యవహరించినా ఉపేక్షించేది లేదన్నారు. ప్రజల రక్షణ తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్య అంశమని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజా సంక్షేమం ఎంత ముఖ్యమో, శాంతి భద్రతల

2 లో

## అంబటి రాంబాబుపై మంత్రుల ఆగ్రహం..



**జనవరి 31 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై వైసీపీ నేత అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర విమర్శలకు దారి తీస్తున్నాయి. ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన రాష్ట్ర మంత్రులు.. అంబటి వ్యాఖ్యలు సభ్య సమాజాన్ని అవమానించే విధంగా ఉన్నాయని మండిపడ్డారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తగిన మూల్యం చెల్లించుకోవాల్సిందే..

హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. అంబటి రాంబాబు వ్యాఖ్యలు అత్యంత నీచమైనవని అన్నారు. సీఎం చంద్రబాబు లాంటి నిబద్ధత కలిగిన నాయకుడిపై ఇష్టానుసారంగా మాట్లాడటం సహించబోమని స్పష్టం చేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంబటి రాంబాబు వ్యాఖ్యలు.. రెచ్చగొట్టే విధంగా ఉన్నాయని, ఇది డైవర్షన్ రాజకీయాలేనని విమర్శించారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రభుత్వం దృష్టి పెడుతుంటే.. వైసీపీ నేతలు అనవసర వ్యాఖ్యలతో రాజకీయ వాతావరణాన్ని కలుషితం చేస్తున్నారని తెలిపారు.

పోలీసులపై కూడా అంబటి రాంబాబు అనుచిత వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా పరిగణించాల్సిన అంశమని తెలిపారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే ప్రయత్నాలు చేస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని తెలిపారు. అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడటం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని, ప్రజల భద్రతతో ఎలాంటి రాజీ ఉండదని తేల్చి చెప్పారు. రాజకీయ విమర్శలకు హద్దులు ఉండాలని, వాటిని దాటి మాట్లాడితే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని స్పష్టమైన సంకేతం ఇచ్చారు.వైసీపీ

2 లో

## కుప్పంలో రెండో రోజు సీఎం చంద్రబాబు పర్యటన

**చిత్తూరు, జనవరి 31 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** కుప్పంలో సీఎం చంద్రబాబు నాయుడు పర్యటన బిజీబిజీగా సాగుతోంది. రెండో రోజు(శనివారం) ఉదయం కడపల్లిలోని తన నివాసంలో ప్రజల నుంచి ఆయన వినతులు స్వీకరించనున్నారు. అనంతరం ఉదయం 10:00 గంటలకు గుడిపల్లి మండలం బెగ్గిలపల్లెలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేయనున్నారు. ఆ తర్వాత 11:00 గంటలకు శాంతిపురం

2 లో



## జగన్ అవినీతి మూలాల్లోంచి వైసీపీ పుట్టింది

**పశ్చిమగోదావరి, జనవరి 31 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపైఏపీ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి అవినీతి మూలాల్లోంచి పుట్టిన పార్టీ.. వైసీపీ అని ఎద్దేవా చేశారు. శనివారం భీమవరంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అక్కడి మున్సిపల్ కార్యాలయం వద్ద ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు.

మహిళల సాధికారతకు ఎన్టీఆర్ కృషి..

2 లో



## ఆర్థిక శాఖ మినహా సునేత్రకు మూడు శాఖలు..

తెలిసిందని ఎన్‌సీపీ ఎన్‌పీ చీఫ్ శరద్ పవార్ శనివారం ఉదయం మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. ఎన్‌సీపీ-ఎన్‌సీపీఎస్‌పీ విలీనాన్ని అజిత్ పవార్ కోరుకున్నట్టు కూడా తెలిపారు. దురదృష్టవశాత్తూ విమాన ప్రమాదంతో ఆ చర్చలు ఆగిపోయాయన్నారు. కాగా, శరద్ పవార్ వ్యాఖ్యలు చేసిన కొద్ది సేపటికే ఆయనను అజిత్ పవార్ తనయుడు పార్థ్ పవార్, ఎన్‌సీపీ(ఎస్‌పీ) ఎమ్మెల్యే రోహిత్ కలుసుకున్నారు. తాజా పరిణామాలను ఆయనకు వివరించారు.

## అంబటీ.. నోరు అదుపులో పెట్టుకో

పరిరక్షణ కూడా అంతే ముఖ్యమని, సీఎం చంద్రబాబు ఈ విషయంలో నిబద్ధతతో ఉన్నారని గుర్తుచేశారు. పాపాల నుంచి తప్పించుకునేందుకే.. తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వ్యవహారంపై ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులు, రాష్ట్ర ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని మంత్రి అచ్చెన్న పేర్కొన్నారు. రూ.250 కోట్లకు పైగా జరిగిన స్కామ్‌ల నుంచి తప్పించుకునేందుకే వైసీపీ నేతలు ఇలాంటి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి ఆలయ పవిత్రతను దెబ్బతీసేలా ఎవరు వ్యవహరించినా కఠినంగా వ్యవహరిస్తామని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

## అంబటి రాంబాబుపై మంత్రుల ఆగ్రహం..

నేతల తీరు ఇంకా మారలేదు..
సీఎం చంద్రబాబుపై అంబటి వ్యాఖ్యలు సభ్యసమాజం తలదించుకునేలా ఉన్నాయని మంత్రి నారాయణ అన్నారు. చంద్రబాబుకి అంబటి రాంబాబు వెంటనే బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా వైసీపీ నేతల తీరు మారలేదని, వైసీపీ నేతలు తీరు మార్చుకోకుంటే ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు.
వైసీపీని ప్రజలు క్షమించరు..కల్తీ నెయ్యి కుంభకోణం బయటపడడంతో వైసీపీ డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతోందని మంత్రి వాసంసెట్టి సుభాష్ ఫైర్ అయ్యారు. అందులో భాగంగానే చంద్రబాబుపై ఇష్టనుసారంగా అంబటితో బూతులు మాట్లాడించారన్నారు. వైసీపీని ప్రజలు క్షమించరని, తిరుపతి వెంకన్న స్వామి శాపం కచ్చితంగా వైసీపీకి తగులుతుందని మండిపడ్డారు.

## కుప్పంలో రెండో రోజు సీఎం చంద్రబాబు పర్యటన

మండలం తుమ్మిసి మోడల్ స్కూల్ సమీపంలో 'ఈ-సైకిల్ పంపిణీ-గిన్నిస్ వరల్డ్' కార్యక్రమంలో పాల్గొనున్నారు. తుమ్మిసి వద్ద జరిగే బహిరంగ సభ కార్యక్రమం వేదిక వరకు కిలోమీటర్ మేర ఈ-సైకిల్‌పై చంద్రబాబు వెళ్లనున్నారు. మధ్యాహ్నం 2:00 గంటలకు ప్రభుత్వ శాఖలు, ప్రైవేట్ కంపెనీల స్టాళ్లను ఆయన పరిశీలిస్తారు. సాయంత్రం 5:00 గంటలకు తన నివాసానికి చేరుకోనున్నారు సీఎం.
కుప్పం పర్యటన నిమిత్తం.. శుక్రవారమే చంద్రబాబు నాయుడు తన సొంత నియోజకవర్గం కుప్పంకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు అధికారులు, పార్టీ నేతలు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. మొత్తం మూడు రోజులపాటు ఈ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి పర్యటించనున్నారు. అనంతరం.. ఆదివారం సాయంత్రం కుప్పం నుంచి రాజధాని అమరావతికి బయల్దేరనున్నారు.

## జగన్ అవినీతి మూలాల్లోంచి వైసీపీ పుట్టింది: మంత్రి గొట్టిపాటి రవికుమార్

తెలుగు ప్రజలకు గుర్తింపు తెచ్చిన ఏకైక వ్యక్తి దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని మంత్రి గొట్టిపాటి రవికుమార్ వ్యాఖ్యానించారు. మహిళలకు సమాన ఆస్తి హక్కు కల్పించి.. వారి సాధికారత కోసం ఎన్టీఆర్ కృషి చేశారని చెప్పుకొచ్చారు. సంక్షేమంలో ఎన్టీఆర్ స్ఫూర్తిని నేడు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేశ్ కొనసాగిస్తున్నారని తెలిపారు. వైసీపీ నాయకులు అసత్య ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. వైసీపీ అసత్య ప్రచారం.. తిరుమలకి ఉన్న గౌరవాన్ని వైసీపీ భ్రష్టుపట్టించిందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఫైర్ అయ్యారు. తిరుమల కల్తీ నెయ్యి విషయంలో వైసీపీ అసత్య ప్రచారం చేస్తోందని ఆగ్రహించారు. టీటీడీకి డిక్లరేషన్ సమర్పించడాన్ని జగన్ తుంగలో తొక్కారని దుయ్యబట్టారు. 70 శాతం పూర్తయిన పోలవరాన్ని నాశనం చేశారని ఫైర్ అయ్యారు. ఆంధ్రులకు రాజధాని లేకుండా చేసిన దుర్మార్గుడు జగన్ మోహన్ రెడ్డి అని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఎస్సీ సెల్ తెదేపా అధ్యక్షులుగా ఎడ్లూరి నరసింహారావు



క్రైంకౌంటర్ కోటేశ్వరావు అమరావతి న్యూస్ : పెదకూరపాడు నియోజకవర్గ తెదేపా అధ్యక్షులుగా ఎడ్లూరి దానియేలు అలియాస్ (నరసింహారావు) నియోజకవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ నియమించారు . ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ పెదకూరపాడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేస్తానని తెలియజేశారు . నాపై నమ్మకం ఉంచినా పదవికి కారణమైన గౌరవ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ గారి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు . ఎడ్లూరి నరసింహారావు పదవి ప్రకటించి గత పది రోజులవుతుంది .

## ప్రమాదాలను నివారించుటలో ఎస్సై ఆంజనేయులు, పాత్ర కీలకం.!!




పెద్దవడుగూరు జనవరి 31 క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్ మండల ఎస్సైగా పనిచేస్తున్న ఆంజనేయులు గత ఏడాది అంతయు ఎలాంటి ప్రమాదాలు జరగనీయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం వల్లనే జాతీయ భద్రత వారోత్సవాల సందర్భంగా ఎస్సై కు ఉత్తమ అవార్డు రావడం గర్వకారణం. జాతీయ రహదారిలో ప్రమాదాల సూచికలు ఏర్పాటు చేయుట గ్రామాల్లో ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించి ప్రధమ స్థానంలో నిలవడం వల్లనే ఆయనకు ఈ అవార్డు రావడం ఎంతో ఆనందదాయకం. ఆయన మరిన్ని ఇలాంటి అవార్డులు పొందాలని ఆయన మరిన్ని ఇలాంటి అవార్డులు పొందాలని ప్రజలు ఆకాంక్షించారు...

## అంబటి రాంబాబు పై కేసు నమోదు చేయాలని కారంపూడి పోలీస్ స్టేషన్లో కూటమి నాయకులు ఫిర్యాదు

**తక్షణమే అంబటి రాంబాబు పై కేసు నమోదు చేయాలి- టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంగులూరు అంజయ్య**



క్రైం కౌంటర్ కారంపూడి పట్టణంలోని కారంపూడి పోలీస్ స్టేషన్లో గుంటూరులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై అసభ్యకర పదజాలాలతో మాట్లాడిన అంబటి రాంబాబు పై కేసు నమోదు చేయాలని కారంపూడి పోలీస్ స్టేషన్లో కూటమి నాయకులు శనివారం ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును కారంపూడి ఎస్సై వాసు కు అందజేసిన కూటమి నాయకులు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పంగులూరు అంజయ్య జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త రామాంజనేయులు సొసైటీ చైర్మన్ నాగవరపు రామకృష్ణ కారంపూడి సర్పంచ్ సరస్వతి బాలు నాయక్ టిడిపి టౌన్ ప్రెసిడెంట్ బొమ్మిన శేషగిరిరావు జనసేన పార్టీ మండల అధ్యక్షులు కేసనపల్లి కృష్ణబాబు టిడిపి సీనియర్ నాయకులు ఉన్నం లక్ష్మీనారాయణ, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ , ఎస్పిఆర్ కృష్ణ, భవిరిశెట్టి పూర్ణచంద్రరావు,టీ హెచ్, కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బంకా మరియకుమారిని నివాళులర్పించిన ముటుకూరు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు.



క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి.పులిమెల మాణిక్యం. పల్నాడు జిల్లా,దుర్గి మండలం,ముటుకూరు గ్రామ ఎస్సీ కాలనీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమాని,కార్యకర్త అయిన బంకా నవీన్ కుమార్ భార్య మరియకుమారి శుక్రవారం ఉదయం మృతి చెందారు(వయస్సు 29 సంలు). ఈ నేపథ్యంలో ముటుకూరు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు రామిశెట్టి బాబురావు,తోటకూర నాగేశ్వరావు,పసుపులేటి వెంకట్రామయ్యా,శనివారం స్థానిక ఎస్సీ కాలనీ నాయకులతో కలిసి పార్థివ దేహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మరియకుమారి కుటుంబానికి మట్టి ఖర్చులు నిమిత్తం ఆర్థిక సహాయాన్ని 6000 వేలు రూపాయలు అందజేసి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనో ధైర్యం కల్పించారు. మరియకుమారి మృతి ఎంతో బాధాకరం అన్నారు. పరామర్శించిన వారిలో స్థానిక ముటుకూరు వైఎస్ఆర్ సీపీ పార్టీ సీనియర్ నాయకులు,ఎస్సీ కాలనీ వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు మహిళలు,అభిమానులు తదితరులు ఉన్నారు.

## పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి



కనిగిరి: క్రైమ్ కౌంటర్ ప్రతినిధి పట్టణంలోని 11వ వార్డు పరిధిలో శనివారం పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే శ్రీ ఉగ్ర నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్ నగదును అందజేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో సంక్షేమ పాలన బలపడిందని, ముఖ్యంగా అవ్వలు, తాతలు సంతోషంగా జీవించే పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, విధవ మహిళలకు అందుతున్న పెన్షన్లు వారి జీవితాల్లో భరోసాను కల్పిస్తున్నాయని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. రాబోయే రోజుల్లో కూడా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఫిరోజ్, క్లస్టర్ ఇంచార్జ్ బాల బాబు, బుద్ధి ఇంచార్జ్ సుధీర్‌తో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ శిరిడీ సాయి బాబా మందిరము.!! తృతీయ (మూడవ) వార్షికోత్సవము



పెద్దవడుగూరు, జనవరి 31 క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్ మండలంలోని సాయిబాబా గుడి మూడవ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం గణపతిపూజ, పుణ్యాహవాచనం, రుత్విక్ వరునం, ప్రధాన కలస్థాపన, జపాదులు, గణపతి హోమం, మన్యుసూక్ష అనులోమ విలోమ పాశుపత హోమం హారతి, మంత్రం పుష్ప తీర్థ ప్రసాద వినియెగం సాయంకాలం : జపాదులు, పూజలు, కుంకుమార్చన, హారతి, మంత్ర పుష్పతీర్థ ప్రసాద వినియోగం, శనివారము ఉదయం ప్రాతఃకాల పూజలు, బాబావారి మూలవిరాట్టుకు పాలాభిషేకం, జపాదులు, కుబేరపాశుపత రుద్రహోమం, నవగ్రహ వాస్తు హోమం, పూర్ణాహుతి, కలశమార్జనం, హారతి, మంత్ర పుష్ప తీర్థ ప్రసాదవినియోగం,మధ్యాహ్నం 1 గం?లకు అన్నదాన కార్యక్రమము నిర్వహించారు. గ్రామ ప్రజలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బంగారం ధరలో రూ.12,500 మార్పు!



జనవరి 31 క్రైమ్ కౌంటర్ న్యూస్): బంగారం ధరలు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా గరిష్ట స్థాయిని తాకడంతో ప్రజల్లో ధరలు ఎప్పుడు తగ్గుతాయో అనే ఆసక్తి పెరిగింది. ఈ నేపథ్యంలో ప్రముఖ ఆర్థిక నిపుణుడు ఆనంద్ శ్రీనివాసన్ బంగారం ధరల పతనంపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన వివరాల ప్రకారం, ప్రస్తుత మార్కెట్ పరిస్థితి అంతర్జాతీయ ఫ్యాక్టర్ల వల్ల మరింత ఉద్రిక్తంగా మారింది. భారత మార్కెట్లో కూడా అంతర్జాతీయ మార్కెట్ ప్రభావంతో బంగారం ధరలు ఆకాశాన్ని తాకాయి. ఇటీవలే ఒకే రోజులో కాసుకు (8 గ్రాములు) ధర రూ. 7,600 తగ్గి రూ. 1,26,800 వద్దకు చేరింది. అలాగే, 1 గ్రాము బంగారం ధర రూ. 950 తగ్గి రూ. 15,850 వద్ద ట్రేడ్ అయ్యింది. ఆనంద్ శ్రీనివాసన్ తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ, "నా జీవితంలో ఇంత భారీ రేట్లను నేను ఎప్పుడూ చూడలేదు. 24 క్యారెట్ల బంగారం ధర జీఎస్టీతో కలిపి రూ. 20,000 మార్కును దాటేసింది. అంతర్జాతీయ మార్కెట్లో 5600 డాలర్లకు చేరుకుంది. ప్రపంచ దేశాల కరెన్సీలపై నమ్మకం తగ్గడంతో అందరూ బంగారంలో పెట్టుబడి పెడుతున్నారు" అని అన్నారు. ధరలు ఎప్పుడు తగ్గుతాయో అని అడిగితే, ఆయన చెప్పినట్టు ఫిబ్రవరి 6 లేదా 7 తేదీల్లో అంతర్జాతీయ మార్కెట్లో 'ఇండెక్స్ రీబ్యాలెన్సింగ్' జరగడం ఉంది. ఆ సమయంలో ధరలు కొంత తగ్గే అవకాశం ఉందని ఆయన భావించారు. అయితే, ఇరాన్-అమెరికా మధ్య యుద్ధం వంటి అనిశ్చిత పరిస్థితులు తలెత్తితే బంగారం ధరలు 6000 డాలర్లను కూడా దాటవచ్చని ఆయన హెచ్చరించారు. గత మార్కెట్ ట్రెండ్స్ ఆధారంగా 24 క్యారెట్ల బంగారం ధర రూ. 14,000 వరకు పడవచ్చని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఆనంద్ శ్రీనివాసన్ అభిప్రాయం ప్రకారం, ధరలు రూ. 12,500 స్థాయికి చేరితే బంగారం కొనడం ఒక మంచి నిర్ణయం అవుతుంది. కానీ, ధరలు ఖచ్చితంగా తగ్గుతాయని ఎవరూ హామీ ఇవ్వలేరు. ప్రస్తుతం ధరలు స్థిరంగా ఉండి ఇంకా పెరుగుదల చెందే ప్రమాదం కూడా ఉందని ఆయన స్పష్టం చేశారు.

## ఒకవైపు పెన్షన్లు పంపిణీ.. మరొకవైపు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే



కారంచేడు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్ రాష్ట్రంలో ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పు తీసుకురావడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుచూపుతో రాష్ట్ర పునర్నిర్మాణానికి బలమైన పునాది వేస్తున్నారని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. శనివారం కొడవలివారిపాలెం, కేశవరప్పాడు, స్వర్ణపాలెం గ్రామాల్లో ఎమ్మెల్యే ఏలూరి సుమారు 8 గంటల పాటు పర్యటించి రూ. 3.86 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, భూమి పూజలు నిర్వహించారు. ప్రతి గ్రామంలో ప్రజలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం సంక్షేమాన్ని విస్మరించలేదని, మొదటి తేదీకి ముందురోజే పెన్షన్లు అందజేయడం ద్వారా పేదల ఇళ్లలో పండగ వాతావరణం నెలకొల్పిందన్నారు. గతంతో పోలిస్తే పెన్షన్ సొమ్ము రెట్టింపు కావడం పేదలకు పెద్ద భరోసా ఇచ్చిందని చెప్పారు. గత వైసీపీ పాలన ఐదేళ్లు రాష్ట్రాన్ని అభివృద్ధి నుంచి వెనక్కి నెట్టిందని విమర్శించిన ఎమ్మెల్యే, చంద్రబాబు ముందుచూపుతో రాష్ట్రానికి స్పష్టమైన దిశ లభించిందన్నారు. పోలవరం ప్రాజెక్టుతో రాష్ట్రం సస్యశ్యామలం అవుతుందని, రైతుల భాగస్వామ్యంతో అద్భుత రాజధాని నిర్మాణం జరుగుతుందన్నారు. కొడవలివారిపాలెంలో రూ. 3.25 కోట్లతో రహదారులు, మిషన్ పనులు, సీసీ రోడ్లకు శంకుస్థాపనలు చేశారు. కేశవరప్పాడులో రూ. 29 లక్షలతో ఓవర్ హెడ్ ట్యాంక్, స్వర్ణపాలెంలో రూ. 20 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా 13 మందికి రూ. 7.95 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు, మరో లబ్ధిదారుడికి రూ. 5 లక్షల ఎల్ ఓ సి చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. పర్యటనలో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కారానికి హామీ ఇచ్చారు.

## క్రైమ్ కౌంటర్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన గుంజ గంగారావు





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు బెల్లంకొండ న్యూస్ : తక్కువ సమయంలో ప్రధాన పత్రికలతో పాటు తనకంటూ ప్రాధాన్యతను సంతరించుకుంటున్న తెలుగు దినపత్రిక క్రైమ్ కౌంటర్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు గుంజ గంగారావు శనివారం బెల్లంకొండ మండలంలోని చంద్రాజుపాలెం గ్రామంలో ఆవిష్కరించారు . గత రెండు రోజుల నుంచి అధికారులు చే ప్రజాప్రతినిధులు చే ప్రజలకు చేరువు చేయాలని కోటేశ్వరరావు నియోజకవర్గం అంతా తిరుగుతూ అధికారుల చేత ప్రజా ప్రతినిధుల చేత ఆవిష్కరింప చేస్తున్నారు . గంగారావు మాట్లాడుతూ సమాజంలోని చెడు మంచి బయటికి తీసి ప్రభుత్వం ముందు ప్రజల ముందు సమస్యలను విలేకరులు తెలియజేయాలని అన్నారు . ప్రభుత్వంలో నాలుగో స్తంభంగా మీడియాకి గౌరవ ప్రధాన స్థానం ఉందన్నారు జర్నలిస్టులు తమ వృత్తికి గౌరవం తీసుకొచ్చాలా పని చేయాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు

## పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న గుంజా గంగారావు





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు బెల్లంకొండ న్యూస్ : పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆదేశాల మేరకు పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బిసి సెల్ అధ్యక్షులు గుంజ గంగారావు శనివారం బెల్లంకొండ మండలం చంద్రాజుపాలెం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినెల 1వ తేదీకి ముందే పెన్షన్లు పంపిణీ చేస్తూ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా కూటమి ప్రభుత్వం నిలిచిపోయిందని తెలిపారు . ఇచ్చిన మాట తప్పకుండా పెంచిన పెన్షన్లను లబ్ధిదారులు అందిస్తూ వాటి వారి కుటుంబాలలో వెలుగు నింపిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని అన్నారు . మరోసారి కూటమి ప్రభుత్వానికి అండగా ఉ ఒదామని తెలిపారు . ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి నాయకులు దుస్ప్రచారం మానుకోండి - పెదకూరపాడు నియోజకవర్గం వై యస్ ఆర్ సీపీ నాయకులు:



క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ :
వెంకటేశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించిన నాయకులు.
చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లకు మంచి బుద్ధి ప్రసాదించాలని దేవుడ్ని వేడుకున్న వైసీపీ నాయకులు.

పెదకూరపాడు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు ఆదేశాలు మేరకు అమరావతి మండలం మల్లాది గ్రామంలో వెంచేసియున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం లో కూటమి నాయకులకు మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుకుంటూ పెదకూరపాడు నియోజకవర్గం వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కలియుగ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పవిత్ర మైన లడ్డు ప్రసాదం లో ఎటువంటి జంతు కొవ్వు అవశేషాలు లేవని సిట్ కోర్టుకు వివరణ సమర్పించిందని తెలిపారు. లడ్డులో జంతుకోవ్వు కలిసిందని దుస్ప్రచారం చేసి ఎంతో మంది భక్తుల మనోభావాలు దెబ్బతీసిన కూటమి నాయకులు భక్తులకు క్షమాపణలు చెప్పాలని కోరారు. రాజకీయం ప్రలోభం కోసం తిరుమలలో ఎంతో పవిత్ర మైన లడ్డు తయ్యారిలో వాడే నెయ్యి లో జంతుకోవ్వు కలిసినట్టు ప్రచారం చేయడం బాధాకరం అన్నారు. ఇకనైనా వెంకటేశ్వర స్వామి వారు చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లకు మంచి బుద్ధి ప్రసాదించి ఇలాంటి దుస్ప్రచారాలు చేయ కుండా ఉండేలా చూడ మని కోరుకున్నా మ్మ న్నారు. ఈ కార్యక్రమం లో పెదకూ రపా డు నియోజ కవర్గం లోని వై యస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నా యకులు, కార్యకర్త లు, అభి మానులు, భక్తులు పాల్గొ న్నారు.



## క్రైమ్ కౌంటర్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన హెచ్ఎం శ్రీనివాసరెడ్డి, సిఐ అచ్చయ్య





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు అమరావతి : ప్రజా గొంతుకును పత్రికలు ప్రభుత్వానికి వినిపించాలని అమరావతి సీఐ అచ్చయ్య పెదకూరపాడు మండలంలోని 75 తాళ్లూరు జడ్పీ హైస్కూల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి శనివారం అన్నారు . ఈ సందర్భంగా తెలుగు దినపత్రిక క్రైమ్ కౌంటర్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు . జర్నలిజం గౌరవప్రదమైన వృత్తి అని , జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలవాలని తెలియజేశారు . క్యాలెండర్ ద్వారా సంవత్సరంలో అన్ని నెలలలో వచ్చే ప్రధాన తేదీలను కాల గమనాలను తెలుసుకోవచ్చు అన్నారు .

## చంద్రబాబు గారిపై అంబటి వ్యాఖ్యలు ఖండించిన బ్రహ్మయ్య



క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రన్న పై అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు పెదకూరపాడు మండల అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య . ఈ మేరకు ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ విభేదాలు, వ్యక్తిగత దూషణలు,బూతులు మాట్లాడడం రాజకీయ సంస్కృతికి మచ్చగా మారుతుందని ఆయన అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి గారి పై అంబటి రాంబాబు దిగజారుడు వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. వైసిపి నేతలు అధికారంలో ఉన్నప్పుడు చేసిన తప్పిదాలు, అవినీతి, ప్రజా వ్యతిరేక విధానాలపై మాట్లాడే ధైర్యం లేక, దృష్టి మళ్లించేందుకు ఇటువంటి నీచ వ్యాఖ్యలకు పాల్పడుతున్నారన్నారు బ్రహ్మయ్య . ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని, బూతుల రాజకీయాలకు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. అంబటి రాంబాబు తక్షణమే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని ముఖ్యమంత్రి కి రాష్ట్ర ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఏటుకూరి బ్రహ్మయ్య డిమాండ్ చేశారు. లేని పక్షంలో టిడిపి ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. జోగి రమేష్ కూడా చంద్రబాబు గారిని లోకేష్ గారిని చెప్పు పోయిందా మెదడు పోయిందని వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారని తెలుగు తమ్ముళ్లు ఆగ్రహం వ్యక్తం చేస్తే ఈ రాష్ట్రంలో తిరగలేరని బ్రహ్మయ్య హెచ్చరించారు .

## పేదల ముంగిటకే పెన్షన్: చీఫ్ విప్ జీవీ



**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి శివాజీ వినుకొండ నియోజకవర్గం ఇన్చార్జి:**
24 వ వార్డులో పెన్షన్లు పంపిణీ చేసిన చీఫ్ విప్
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ఎన్టీఆర్ భరోసా' సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం వినుకొండ పట్టణంలో 24వ వార్డు, జెండా చెట్టు సెంటర్ ఖజానా బావి వద్ద శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు స్వయంగా పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ నగదును పంపిణీ చేశారు. ఉదయాన్నే లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి, ఆప్యాయంగా పలకరిస్తూ పెన్షన్ డబ్బులను అందజేశారు. అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఈ సందర్భంగా జీవీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు గ కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## వైసీపీకి భారీ షాక్: టీడీపీలో చేరిన 100 ముదిరాజ్ కుటుంబాలు



**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి శివాజీ వినుకొండ నియోజకవర్గం ఇన్చార్జి:** వినుకొండ నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. బొల్లాపల్లి మండలం, వెల్లటూరు గ్రామానికి చెందిన సుమారు 100 ముదిరాజ్ కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి. ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ జీవీ ఆంజనేయులు గారు పార్టీలో చేరిన వారికి పసుపు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. నియోజకవర్గ అభివృద్ధిని చూసి ఆకర్షితులమై తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు ఆయా కుటుంబాల సభ్యులు తెలిపారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని, ముదిరాజ్ సామాజిక వర్గ అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ఈ సందర్భంగా జీవీ హామీ ఇచ్చారు డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబటి దిష్టిబొమ్మ దహనం



**క్రైమ్ కౌంటర్ న్యూస్):** కందుకూరు, జనవరి 31: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని అసభ్యపదజాలంతో దూషించిన వైసీపీ నాయకుడు అంబటి రాంబాబు దిష్టి బొమ్మను కందుకూరులో శనివారం రాత్రి దహనం చేశారు. తెలుగుయువత, తెలు గు మహిళా విభాగాల ఆధ్వర్యంలో అంబటి రాంబాబు దిష్టిబొమ్మను చెప్పులతో కొట్టుకుంటూ ఊరేగింపు చేశారు. స్థానిక పోస్టాఫీసు కూడలిలో మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు. అనంతరం దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్ర మంలో పార్టీ నాయకులు దామా వెంకటేశ్వర్లు, పిడికిటి వెంకటేశ్వర్లు, పువ్వాడి మౌనిక, వడ్లమూడి సురేష్, గుర్రం మాల్యాద్రి, రఫి, చదలవాడ కొండయ్య, మౌనిక, శైలజ, మాదాల మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.


## అంబటి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్యే ప్రవీణ్



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరావు పెదకూరపాడు నియోజకవర్గం :** అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలను పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తీవ్రంగా ఖండించారు. నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలకు, సమాజంలో మహిళల గౌరవానికి భంగం కలిగించేలా మాట్లాడటం వైసీపీ నాయకుల దురహంకారాన్ని మరోసారి బయటపెట్టిందన్నారు. మాజీ మంత్రి స్థాయిలో ఉండి దిగజారిన భాషను ఉపయోగించడం పూర్తిగా ఖండనీయం అని పేర్కొన్నారు. మాజీ ముఖ్య మంత్రి జగన్ మీకు నేర్పిన సంస్కారం ఇదేనా అని ఆయన ప్రశ్నించారు. ఇలాంటి వ్యాఖ్యలు వైసీపీ నాయకుల రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమని విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు వ్యవస్థలను దుర్వినియోగం చేసిన వైసీపీ నేతలు, ఇప్పుడు ప్రతిపక్షంలోకి వచ్చాక నోరు అదుపులో లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అంబటి రాంబాబుపై తక్షణమే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఒకసారి చట్టపరమైన చర్యలు కఠినంగా తీసుకుంటే, ఇలాంటి బూతులు మాట్లాడే నేతలందరికీ బుద్ధి వస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు, సామాజిక సమతుల్యత కాపాడాలంటే ఇలాంటి వ్యాఖ్యలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలు కూడా వైసీపీ నాయకుల అసలు స్వరూపాన్ని గుర్తించాలన్నారు.

## పేదలు..బడుగుల కళ్ళల్లో ఆనందమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### పెదకూరపాడు మండల పార్టీ అధ్యక్షుడు ఏటుకూరి బ్రహ్మయ్య ఒకరోజు ముందుగానే పింఛన్ల పంపిణీ...





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** అవ్వాతాతల కళ్లలో ఆనందం చూడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పెదకూరపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పథకం అమలులో భాగంగా ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బందితో కలిసి లబ్ధిదారులకు పింఛన్లను వాళ్ళ ఇంటి వద్దకే వెళ్లి శనివారం తెల్లవారుజామున అందించేశారు. ఈ సారి ఫిబ్రవరి 1న ఆదివారం సెలవు దినం కావడంతో ఒకరోజు ముందు ఈ నెల 31న (శనివారం) పేదలు, బడుగుల ఇంటికి సిబ్బందితో వెళ్లి పింఛన్లను అందించడం జరిగిందన్నారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పర్యవేక్షణ చేయాలని సిబ్బందిని ఆదేశించారు . ప్రజా ప్రతినిధులు మాజీ ఎంపీపీలు బెల్లంకొండ రామ్ గోపాల్ రావు, గల్లా బాబురావు, మాజీ సర్పంచ్ రైతు నాయకుడు భాష్యం ఆంజనేయులు, సీనియర్ నాయకులు మద్దినేని సత్యం, గ్రామ పార్టీ అధ్యక్షులు చెన్నుపాటి బుల్లిబాబు తో కలసి లబ్ధిదారులకు నగదు అందజేసి.. ప్రభుత్వ ఆశయాన్ని వివరించారు. ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సారధ్యంలో ప్రజా ప్రతినిధులను అధికారులను సమన్వయం చేసుకొని పెదకూరపాడు మండల ప్రజల రుణం తీర్చుకునేలా పరిపాలన సాగిస్తామని బ్రహ్మయ్య ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అనంతరం పెదకూరపాడులో పాల కేంద్రం దగ్గర శిథిలావస్థలో ఉన్న వంతెన స్థానంలో నూతనంగా రూ. 50 లక్షల తో నిర్మించనున్న వంతెన పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు .

## చంద్రన్నపై అంబటి వ్యాఖ్యలు హేయం కొమ్మాలపాటి శ్రీధర్



**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రన్న పై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన అసభ్య వ్యాఖ్యలను మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ తీవ్రంగా ఖండించారు . ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు . ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ విభేదాలు సహజమేనని, వ్యక్తిగత దూషణలు,బూతులు మాట్లాడడం రాజకీయ సంస్కృతికి మచ్చగా మారుతుందని ఆయన అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి గారి పై అంబటి రాంబాబు దిగజారుడు వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. వైసిపి నేతలు అధికారంలో ఉన్నప్పుడు చేసిన తప్పిదాలు, అవినీతి, ప్రజా వ్యతిరేక విధానాలపై మాట్లాడే ధైర్యం లేక, దృష్టి మళ్లించేందుకు ఇటువంటి నీచ వ్యాఖ్యలకు పాల్పడుతున్నారన్నారు. ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని, బూతుల రాజకీయాలకు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

అంబటి రాంబాబు తక్షణమే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని ముఖ్యమంత్రి కి రాష్ట్ర ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో టిడిపి ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

## కారంపూడి సర్కిల్ సిఐ పి.శరత్ బాబు ను మర్యాదపూర్వకంగా కలసిన ఎమ్మార్పీఎస్ నాయకులు




**క్రైం కౌంటర్ కారంపూడి ప్రతినిధి కోట దివాకర్** పల్నాడు జిల్లా కారంపూడి సర్కిల్ సిఐగా ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన పి. శరత్ బాబు ను కారంపూడి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు తాళ్ళూరి జీవరత్నం మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు శనివారం పోలీస్ స్టేషన్లో మర్యాదపూర్వకంగా కలుసుకొని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మార్పీఎస్ నాయకులు ఎస్సీ ఎస్టీ అట్రాసిట్ చట్టంపై గ్రామాలలో అవగాహన కల్పించాలని సిఐని కోరారు. ఈ సందర్భంగా సిఐ శరత్ బాబు సానుకూలంగా స్పందించి కచ్చితంగా గ్రామాలలో ప్రజల మధ్య ఎటువంటి విభేదాలు రాకుండా అందరూ కలిసికట్టుగా ఉ ఒడేలా చట్టం ప్రకారం మావంతు కృషి చేస్తాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి కారంపూడి మండల అధ్యక్షులు కడియం మరియదాసు మాదిగ మరియు యూ.పిలుపు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.